మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 23 - జూన్ - 2026 : పేజీలు 8

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి




- ఎలాంటి లోపాలకు తావులేకుండ పక్కాగా నిర్వహించాలి
- రెవెన్యూ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు

**మడకశిర,జూన్ 22,మనంన్యూస్:** మడకశిర నియోజక వర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేవిదంగా, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పక్కాగా చేపట్టాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని తహసీల్దార్లు,డెప్యూటీ తహసీల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లుతో

మిగతా 2లో

# వ్యాక్సినేషన్ కార్యక్రమం అధికారులు సమన్వయంతో విజయవంతం చేయండి




- జూన్ 28వ తేదీన "పల్స్ పోలియో" కార్యక్రమం
- జాతీయ ఇమ్యూనిజేషన్ పల్స్‌పోలియో బూత్ యాక్టివిటీ వాక్సినేషన్ కార్యక్రమం అధికారులు సమన్వయంతో విజయవంతం చేయండి
- 0 -5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి
- జిల్లాలో 2,83,430 మంది చిన్నారులు.. 82 యూనిట్లు.. 1,623 పోలింగ్ బూత్‌లలో పల్స్ పోలియో కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 22 మనంన్యూస్ :** ఈనెల 28వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన నిర్వహించే జాతీయ ఇమ్యూనిజేషన్ కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు పల్స్ పోలియో- 2026పై జిల్లా టాస్క్ ఫోర్స్‌కమిటీ సమావేశాన్ని అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.ఈబి.దేవితో కలిసి నిర్వహించి జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ పల్స్ పోలియో ఇమ్యూనిజేషన్ కార్యక్రమాన్ని ఈనెల జూన్ 28వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 2,83,430 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,289, అర్బన్ ప్రాంతాల్లో334కలుపుకొని మొత్తం 1,623 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం

మిగతా 2లో



## విద్య పేరుతో వ్యాపారం..

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం...!





- నిబంధనలు బేఖాతరు.. అధికారుల మౌనంతో ప్రైవేట్ స్కూల్ ఇష్టారాజ్యం
- వేలల్లో ఫీజులు.. విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు
- విద్యార్థుల భద్రత గాలికి.. పట్టించుకోని విద్యాశాఖ

**లేపాక్షి, జూన్ 22, మనంన్యూస్:** విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చుకున్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అధికారుల నిర్లక్ష్యాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. లేపాక్షి మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకనీసప్రమాణాలు, మౌలిక వసతులు లేకుండానే వందలాది మంది విద్యార్థులతో విద్యా వ్యాపారం సాగిస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలు అన్నింటినీ పక్కనపెట్టి కేవలం ఫీజుల వసూళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మృత్యుకూపంగా మారిన స్కూల్ భవనం...సదరు పాఠశాల భవనాన్ని పరిశీలిస్తే విద్యార్థుల భద్రతకు కనీస భరోసా లేదనే విషయం స్పష్టమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు బయటపడేందుకు సరైన మార్గాలు లేకపోవడం,

మిగతా 2లో

# ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో బాబు

- లాభ, నష్టాల లెక్కలు వేయకుండా ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసిన ఘనత జగన్మోహన్ ది
- వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి
- ఆర్టీసీ ప్రైవేటీకరణకు నిరసన వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన




**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 22 మనంన్యూస్ :** ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో చంద్రబాబు అంటూ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలువు మేరకు, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి వైయస్సార్ సీపీ శ్రేణు లతోకలిసి అనంత పురములోని కలెక్టరేట్ కార్యాల యం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ గత వైయ స్సార్ సీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆర్టీసీని ప్రభుత్వం లోకి విలీనం చేసి యాభై ఆరు వేల మంది ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులను చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కు తుందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సూపర్ సిక్స్‌తో పాటు ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయకపోగా ఆర్టీసీ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు, ఆలోచి దుర్మార్గపు ప్రయత్నాలను విరమించుకోవల న్నారు. వైయస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్‌బీసీరమేష్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు,సామాన్యులకు అండగా, రాష్ట్ర రవాణా వ్యవస్థ కు వెన్నెముకలా ఉంటున్న ఆర్టీసీను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ

మిగతా 2లో

# వైన్ షాప్ లను ఆకస్మిక తనిఖీలు చేసిన ఎక్సైజ్ శాఖ సీఐ



**కనేకల్ జూన్ 22 మనంన్యూస్:** ప్రభుత్వం నిర్దేశించిన మద్యం విక్రయ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎక్సైజ్ శాఖ సిఐ ఉమాబాయ్ అన్నారు. ఈ మేరకు ఎక్సైజ్& ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలోని మండలంలో ఉన్నత అధికారుల మేరకు జెకే. వైన్స్, నర్మదా వైన్స్, డి ఎస్. వైన్స్ లను సోమవారం తన సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా దాడులు చేసి క్రయ, విక్రయాలు రికార్డులు, వైన్ లను పరిశీలించినట్టు సీఐ ఉమాభాయ్ తెలిపారు. ఇందులో భాగంగానే బహిరంగ ప్రదేశం లో మద్యం సేవిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి, సదరు వ్యక్తిపై ప్రజా వినియోగం (పబ్లిక్ కన్సుమప్షన్)కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నేడు వైన్స్ షాప్ లను ఆకస్మికంగా తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, ప్రభుత్వ నిబంధనలను ఉల్లాంఘించి అధిక ధరలకు విక్రయించిన,బెల్ట్ షాప్ లు నిర్వహించిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆ శాఖా మండల ఏఎస్సై ఎస్. శేక్షావాలి,సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

### మహాశాంతి ప్రతిష్ఠ, కుంభాభిషేకం..

### విజయోత్సవ సభలో పాల్గొననున్న మంత్రి

**ధర్మవరం అర్బన్ జూన్ 22 మనంన్యూస్** : రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈ నెల 24, 25 తేదీల్లో నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది.పర్యటనలో భాగంగా జూన్ 24న నిర్వహించే మహాశాంతి ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవాల్లో మంత్రి పాల్గొననున్నారు.ప్రతి 12ఏళ్లకోసారి నిర్వహించే ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. ధార్మిక, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటికార్యక్రమాలు దోహదపడతాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అనంతరం జూన్ 25న ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీకళ్యాణమండపంలో నిర్వహించే కేంద్రంలో 12 ఏళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో 2 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వాల విజయోత్సవ సభకు మంత్రి హాజరవుతారు. ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వివరించనున్నట్లు వెల్లడించింది.దేశ అభివృద్ధి, రాష్ట్ర పురోగతి, ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని సభలో ప్రస్తావించనున్నట్లు తెలిపింది.రెండురోజులపర్యటనలోభాగంగాఆధ్యాత్మిక, ప్రజాసేవా కార్యక్రమాల్లో పాల్గొంటూప్రజలతోమమేకం కానున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.

# దేవగానపల్లి శ్రీ మద్దమ్మకు తమలపాకు పూజ



**అమరాపురం,జూన్ 22, మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ,దేవగానపల్లి గ్రామంలో వెలసినకుంచిటి వక్కలిగర బసలేనవర గోత్రంనకు చెందిన శ్రీ మద్దమ్మ దేవతకు జేష్ఠమాసం తొలి సోమవారం తమలపాకుతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం పూజారప్ప తెలిపారు. అమ్మ వారికి తమలపాకులు, వివిధ రకాలతో ప్రత్యేక అలంకరణ చేసి,కుంకుమర్చనలు జరిపి, నైవేద్యంసమర్పించి,మహామంగళ హారతినిచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణచేసారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకో బాబు

మొదటిపేజీ తరువాయి...

చేసేందుకు తెరవెనుక తీవ్రమైన ప్రయత్నాలు జపుగుతున్నా యన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను తన బినామిలకు కట్టబెడు తున్నారని విమర్శిం చారు. ప్రైవేటీకరణను విరమిం చకపోతే వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని చెప్పారు. వైయస్సార్ సీపీ నగర అధ్యక్షులు చింత సోమశేఖర్ రెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తారని విమ ర్శించారు. పల్లెలకు, పట్టణాలకు మధ్య అనుసం ధానంగా పట్టుకొమ్మల్లా ఉన్న ఆర్టీసిని నష్టాల్లో ఉన్నట్టు సాకు చూపుతూ ప్రైవేటీకరణ చేయడానికి చూస్తు న్నారన్నారు. ప్రజకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నార న్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కొర్రపాడు హుసేన్ పీర, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షులు మార్కెట్ ఖాజా, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, నాయకులు సంపంగి రామాంజ నేయులు, శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునరెడ్డి, గజ్జల నాగేష్, నిజాం, ప్రకాష్, సాకే చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, కుళ్లాయప్ప, సతీష్, అనిల్ గౌడ్, మహమ్మద్ హుసేన్, వెంకటేష్, శ్రీనివాస్ నాయక్, రామంజి, సంగమేష్,శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రవి కుమార్, సాకే రామాంజనేయులు, మన్సూర్, మణికంఠ, తేజ,ఆటోవెంకీ,శివశంకర్‌తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ కార్యక్రమం అధికారులు సమన్వయంతో విజయవంతం చేయండి

మొదటిపేజీ తరువాయి...

5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,25,136, పట్టణ ప్రాంతాల్లో 2,17,04 గృహాలు కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బూత్ యాక్టివిటీని ఈ నెల 28వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి ఇంటింటి గృహ సందర్శన యాక్టివిటీని 29వ తేదీ మరియు 30వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాన్సిట్ ప్రాంతాలు, బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్ల నందు 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను నిర్వహించాలని, చిన్నారులు ఎవరు కూడా మిగిలిపోకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు తల్లులకు, స్థానిక కుటుంబాలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా విద్యా శాఖ అధికారి అన్ని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ నందు అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా, డిఆర్డిఎ పథక సంచాలకులు వారి పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు మండల, గ్రామ, జిల్లా సమాఖ్య సమావేశాలలో పూర్తి స్థాయి అవగాహన కల్పించి ప్రతి ఒక్క 0–5 సం.ల పిల్లలు అందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని ఆదేశించారు. ఆర్డీఓలు, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు సమన్వయం మరియు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మున్సిపల్, సీఈఓ జిల్లా పరిషత్ వారి పరిధిలోని పాఠశాలలోని టార్గెట్ గ్రూప్ పిల్లలను అందరిని కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ఫిలాంత్రపిస్ట్ లను కమ్యూనిటీ భాగస్వామ్యం చేసి ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, ర్యాలీ వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏపీఎస్పీడీసిఎల్ వారు వ్యాక్సిన్ కోల్డ్ చైన్ స్టోరేజ్ నకు శుక్రవారం నుండి ఆదివారం వరకు నిరంతరాయ పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు రోటరీ క్లబ్ తదితర సంస్థలు పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, వ్యాక్సిన్ సమగ్రంగా వారి పరిధిలోని పోలింగ్ బూత్ ల మ్యాపింగ్ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ప్రసన్న భారతి, జిల్లా పరిషత్ సీఈఓ జయలక్ష్మి, ఆర్ఎంఓ హేమలత, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, డిటిసి వీర్రాజు, డీపీఓ నాగరాజు నాయుడు, పిడి మెప్మా విశ్వజ్యోతి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్య పేరుతో వ్యాపారం.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం!






అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. నిర్మాణ లోపాలు, అసంపూర్తి సదుపాయాల మధ్య విద్యార్థులను చదివించడం ప్రమాదాలకు ఆహ్వానం పలకడమేనని స్థానికులు మండిపడుతున్నారు.

ఆటస్థలం లేకుండానే అనుమతులా?ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలకు క్రీడా మైదానం తప్పనిసరి. అయితే ఈ పాఠశాలకు కనీసం ఆటస్థలం ఏర్పాటు చేసే స్థలం కూడా లేకపోవడం గమనార్హం. నాలుగు గోడల మధ్య విద్యార్థులను బంధించి, వారి శారీరక వికాసాన్ని పూర్తిగా విస్మరించడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చేతిరాత రందులతో ఫీజుల వసూళ్లు...విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయన్నది పక్కనపెడితే, ఫీజుల వసూళ్లలో మాత్రం యాజమాన్యం ఎక్కడా రాజీపడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడ్మిషన్లు, పుస్తకాలు, డొనేషన్లు, ప్రత్యేక ఫీజుల పేర్లతో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చేతిరాత రశీదులు, అంతర్గత వసూళ్ల లెక్కలు బయటకు రావడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

కనీస అర్హతలు లేకుండానే అనుమతులు..?భద్రతా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, క్రీడా మైదానం వంటి అంశాల్లో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా ఈ పాఠశాలకు అనుమతులు ఎలా లభించాయనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు కళ్ళుమూసుకుని వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భద్రత కంటే ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారా అనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. లోపాలు కనిపించడం లేదా.. చూసీ చూడనట్లు వదిలేస్తున్నారా?పాఠశాలలో ఉన్న లోపాలు బహిరంగంగా కనిపిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. భవన భద్రత, క్రీడా మైదానం, ఫీజుల వసూళ్లు, మౌలిక వసతుల వంటి అంశాల్లో స్పష్టమైన లోపాలు కనిపిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు చూసీచూడనట్లువ్యవహరించడంవెనుక కారణాలేమిటన్న చర్చ స్థానికంగా సాగుతోంది. విద్యార్థుల భద్రత కంటే ప్రైవేట్ యాజమాన్యాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో పాఠశాల నిర్వహణ కొనసాగుతున్నా చర్యలు లేకపోవడం విద్యాశాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారన్నప్రశ్నకుసమాధానం చెప్పాల్సిన పరిస్థితి అధికారులదేనని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



ఎస్ఐ ఆర్ కార్యక్రమం పట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సర్ పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ బిఎల్ఏలు ఇంటింటా వెళ్ళినప్పుడు ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ అవగాహన కల్పించాల్సిందిగా అయన పలు సూచనలు సలహాలు నిచ్చారు. ఏది ఏమైనను ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పిపించాల్సిందిగా అయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు పూజారి ముకుంద, ఎం.హనుమంతు,చంద్రశేఖర్,కళ్యాణ్ చక్రవర్తి,డెప్యూటీ తహసీల్దార్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## తమ్మడేపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంనకు విరాళం

– దాతలు తమ్మడేపల్లి చిక్కేగౌడ మనవరాలు నగరత్నమ్మ



**అమరాపురం,జూన్ 22,మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర బసలేనవరు గోత్రంనకు చెందిన వారి ఇంటి దేవుడు కట్టేమనే శ్రీ ఆంజనేయస్వామి నూతన దేవాలయం నిర్మాణం నకు తమ వంతు బాధ్యతగా తమ్మడేపల్లి గ్రామానికి చెందిన చిక్కేగౌడ మనవరాలు శ్రీమతి నాగరత్నమ్మ సోమవారం రూ 50 వేలు విరాళశీ అందించినట్లు దేవస్థాన అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు.శ్రీమతినాగరత్నమ్మ కుటుంబాన్ని శ్రీ ఆంజనేయ స్వామి అన్నివిధాలుగా కాపాడాలని దేవాలయం కమిటి నిర్వాహకులు దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు,దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటా బిఎల్ఎలు పర్యటన పరిశీలన

– టిడిపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు

**మడకశిర,జూన్ 22,మనంన్యూస్:** మడకశిర మండలం కల్లుమర్రిలో సర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ ఎలు చెపట్టిన ఇంటింటా కార్యక్రమంను తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కు కోల్పోకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించి బాధ్యత బిఎల్ఎలదే నన్నారు.ఓటర్ల జాబితా,నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా స్పష్టంగా పరిశీలించాల్సిందిగా అయన పలు సూచనలు,సలహాలు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లుమర్రి బిఎల్ఎప్రసన్న లక్ష్మీ,టిడిపి నాయకులు నరసింహాప్ప, మధుసుధన్,నరసప్ప,నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పాలనలో రైతుల ఆత్మహత్యలు



**నార్పల జూన్ 22 మనంన్యూస్** : కూటమి ప్రభుత్వ పాలనలో రైతాంగం అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతోందని, రైతాంగం సమస్యలు పరిష్కరించి రైతుల ఆత్మహత్యలు నిలువరించాలని నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ సాకే శైలజనాథ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీ పిడి రంగయ్య సోమవారం కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. పంటలు లేక గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతాంగం ఆర్థికంగా కుదేలై ఆత్మహత్యలకు రైతులు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ జి ఆనంద్ కు వినతిపత్రాన్నిఅందించారు. కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం



**సోమందేపల్లి టౌన్ జూన్ 22 మనంన్యూస్** : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డా. ఓంకార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సిహెచ్ఓ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 28న బూత్ ల నందు, 29 మరియు 30 తేదీలలో ఇంటింటి కి వెళ్లి పోలియో చుక్కలు పొందని 0–5 సం.ల పిల్లలకు వేయడం జరుగుతుం దని తెలియజేయడం జరిగింది. అలాగే 0–5 సంల పిల్లల లిస్ట్ తయారు చేసుకోవాలని, ఈ కార్యక్రమం గురించి ప్రజలకు ఒక రోజు ముందుగానే చాటింపు ద్వారా గాని, మైకుల ద్వారా గాని తెలియజేయాలనీ పేర్కొనడం జరిగింది. అంతే కాకుండా ఒక్క బిడ్డ కూడా తప్పిపోకుండ ప్రతి ఒక్క బిడ్డకు చుక్కలమందు వేసి 100% సాధించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పార్వతమ్మ, పర్యవేక్షకులు రవీంద్ర, శ్యామలమ్మ, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా లు పాల్గొనడం జరిగింది. ఇదే సందర్భంగా ఇంతకు మునుపు ఇక్కడ నుండి పదోన్నతి పొందిన సరస్వతి మరియు రాజకళ సిస్టర్స్ కు, అదేమాదిరి బదిలీ పై వెళ్లిన అనిల్, సుజాత, మాలతీ దేవి, గణేష్ లకు సన్మానం చేసి, మెమెంటోలు అందజేశారు.



# అంతరపంటల విధానాన్ని ప్రోత్సహించండి

- సబ్సిడీతో వేరుశనగ విత్తనం, యూరియాను రైతులు పొందండి
- మండల వ్యవసాయ అధికారిని విజయభారతి



**సోమందేపల్లి టౌన్ జూన్ 22 మనంన్యూస్** : మండల పరిధిలోని చల్లపల్లి ,జూలుకుంట గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంమండల వ్యవసాయ అధికారిణి విజయభారతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ సబ్సిడీపై మేలైన విత్తనాలు,ప్రకృతి వ్యవసాయం,90%సబ్సిడీ పై బిందు సేద్యం ,పంటల సాగులో ఏ 1డిజిటల్ సేవలు సాటిలైట్ , వ్యవసాయ యాంత్రీకరణ గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే వేరుశెనగ విత్తన పంపిణీ ,మరియు యూరియా పంపిణీ రైతులకు చేయడం జరిగింది.రైతన్న మీకోసం ఈనెల 22 నుండి 27 వరకు జరుగుతుందన్నారు.రైతు ఆధార్ కార్డు ఆధారంగా పిఎసి ఎస్ లేదా ఇతర రిటైల్ దుకాణాల ద్వారా ఎరువులను పొంద వచ్చుని, ఆధార్కార్డుకు అనుసంధానమైన మొబైల్ నంబర్కు వచ్చే ఓటిపి ద్వారా ఈ కొనుగోలు ధ్రువీకరించ వచ్చు అన్నారు.ఎరువుల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు పొందండి. అవసరానికి మించి ఎరువుల కొనుగోలు చేయవద్దు.పచ్చిరొట్ట, సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని కొంత మేర తగ్గించండి అన్నారు.ఎల్నినో ప్రభావం వల్ల దీర్ఘకాలిక పొడి వాతావరణ పరిస్థితులుజిల్లాల వారీగా పంట ప్రణాళికలనురూపొందించబడిం దన్నారు. అంతర పంటల విధానాన్ని ప్రోత్సహించ లన్నారు.అధిక నీటిఅవసరమున్న వరి,పొగాకు పంటలకు బదులు



గా పప్పు ధాన్యాలు మరియు నూనె గింజలను సాగు చేయండి. తద్వారా భూసార పెంపు జరుగుతుందన్నారు.పప్పుధాన్యాలసాగును పెంచుదాం. నేలసారాన్నిరక్షిద్దాం.పప్పుదినుసులు, నూనె గింజల దిగుబడిలో స్వయం సమృద్ధి సాధిద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,రాష్ట్ర సగరకార్పొరేషన్చైర్మన్ వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల కన్వీనర్ వెంకటేశులు,మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప,జనసేన పార్టీ నాగరాజు, చల్లాపల్లి రామకృష్ణ,నారాయణ, నరసింహమూర్తి ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 22 మనంన్యూస్** : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్సరీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా,ఇందులో భాగంగా తమ సమస్యలు తెలిపేందుకు రెవెన్యూ భవన్ వద్దకు పలువురు విభిన్న ప్రతిభావంతులు రాగా తెలుసుకుని, వారి వద్దకే జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెళ్లిఅర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు తమకు బ్యాంకు రుణాలు,భూమి,తదితర సమస్యలనుతెలియజేయగావాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. మొదటి అంతస్తులో ఉన్న రెవెన్యూ భవన్ నుండి వారి వద్దకే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించడం పట్ల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలందు అదనంగా సీట్లు కేటాయించాలి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్



**నార్పల జూన్ 22 మనంన్యూస్** : మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ కస్తూర్బా గాంధీ స్కూల్ బీసీహాస్టల్ నందు,5,6, తరగతులకు అదనంగా సీట్లు కేటాయించాలని మండల తాసిల్దార్,కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ప్రభుదాసుమాట్లాడుతూఎస్సీఎస్టీబీసీ మైనార్టీ, విద్యార్థులకు కేటాయించిన సీట్లు తక్కువ ఉన్నందువలన అనేకమంది అర్హులైన విద్యార్థులు ప్రవేశ అవకాశం కోల్పోతున్నారు మరీ ముఖ్యంగా పేద గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలుర బాలికలు నాణ్యమైన విద్యను కోల్పోతున్నారు విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని బాల బాలికలకు అదనంగా సీట్లు పెంచి ఎక్కువ మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్నవారు, వేదాంత మోహన్, సాకే ముత్యాలు, ఆది, జయకృష్ణ, కుళ్లాయి స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు

## గీతానగర్‌లో సార్ కార్యక్రమం..

ఓటర్లకు అవగాహన కల్పించిన సీసీ హరి

**సోమందేపల్లి టౌన్ జూన్ 22 మనంన్యూస్** : సోమందేపల్లి మండల కేంద్రంలో సార్ కార్యక్రమం వేగంగా జరుగుతోంది.అధికారులు బూతు ఇంచార్జులు ఓటర్లకు సార్ గురించి వివరించి, ఓటర్ ఫారాలు పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గీతానగర్ లోని 136 బూతు లో మాస్టర్ వీవర్ సీసీ హరిదాస్, పల్లా నరసింహ ఓటర్ లకు సార్ గురించి వివరించి, వారిచేత ఫారాలు ఫిల్ అప్ చేయించారు. సందర్భంగా సిసి హరిదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటును కోల్పోకూడదని, ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం ఓటు హక్కు అన్నారు. సుస్థిర ప్రభుత్వాలు ఏర్పాటులో ఓటు హక్కు కీలకమన్నారు. ఐదేళ్లకోసారి తాము వేసే ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకొని, తమ అభివృద్ధికి దోహదపడే ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. కావున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలన్నారు..



## వర్షాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

- ఏవో విజయ జ్యోతి కుమార్



**ఆత్మకూరు జూన్ 22 మనంన్యూస్ :** వర్షాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి విజయ జ్యోతి కుమార్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యూరియా డిఏపి ఎరువులను ఏపీ ఏఐఎంఎస్‌యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఎరువులను అందించడం సాధ్యపడుతుందని ఎందుకు రైతుల సహకరించాలని తెలియజేశారు ప్రస్తుతము ఎలిని నో ప్రభావం ఉండటం వల్ల తక్కువనీరుఅవసరం ఉన్నపంటలపై దృష్టి సారించి పప్పు దినుసులు పంటలను సాగుచేసుకోవాలనిసూచించారు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులురాముఅక్కమ్మవ్యవసాయశాఖ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఆలయంలో గుప్తనిధుల తవ్వకాల కలకలం



**రాయదుర్గం జూన్ 22 మనంన్యూస్ :** మండలం లోని చదం గొల్లలదొడ్డి సమీపంలోని లింగాలబండపై గల పురాతన చతుర్ముఖ పశుపతినాథ్ ఆలయంలోగుప్తనిధుల వేటకలకలంరేపింది. దుండగులు గతంలో నందివిగ్రహం, మూలవిరాట్ ధ్వంసం చేయగా, తాజాగా క్షుద్రపూజలు చేసి ధ్వజస్తంభం రాళ్లు పెకలించారు. సోమవారం పూజకు వెళ్లిన భక్తులు ఆలయంలో తవ్వకాలు చూసి ఆందోళన చెందారు. గుప్తనిధుల కోసమే ఆలయ ధ్వంసం జరుగుతోందని, పోలీసులు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు.

## జాతీయ రహదారి ఆక్రమణలపై ఆర్‌అండ్‌బి అధికారుల కొరడా...



సోమందేపల్లి టౌన్ జూన్ 22 మనంన్యూస్ : దశాబ్దాలుగా సోమందేపల్లి పట్టణంలోని పాత ఎన్‌హెచ్ 7రహదారి పలువురి ఆక్రమా నలకు గురై రోడ్డు కుదించుకుపోయింది. పలు దుకాణాలు రోడ్డు మీదకే వచ్చాయి. సందర్భంలో ఆర్‌అండ్‌బి అధికారులు ఆలస్యంగా నైనా స్పందించి, రోడ్డు దురాక్రమాలను తొలగించే ప్రయత్నంపంచాయతీ అధికారులసమక్షంలో చేపట్టారు. సోమందేపల్లి లోని పాత రహదారి ఇరువైపులా ఉన్న అక్రమా కట్టడాలు, అక్రమ ఫుట్ పాత్‌నితొలగించడం మొదలు పెట్టారు. సోమందేపల్లి లోని దుర్గానగర్ నుండి కన్యాకాపరమేశ్వరి ఆలయం వరకు పాత చీప్త 7కి ఇరువైపులా మార్కింగ్ ఇచ్చి,అక్రమ ఫుట్‌పాత్‌లు, అక్రమమట్టినితొలగింపు పనులుమొదలు పెట్టారు. ఎన్నోఏళ్ళ కలనునెరవేర్చి,ప్రజలకు,వాహనదారులఇబ్బందిని తొలగించినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.



# జీతాలు ఫుల్ విధులు నిల్

■ పెద్దాసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల విధులపై కలెక్టర్ కి ఫిర్యాదు ■ ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దులచెరువు మల్లి

**అనంతపురం, జూన్ 22, మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి కలెక్టర్ కి ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మరదలు చెరువు మల్లీ వారు మాట్లాడుతూ.. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ సేవా నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ విదుల సమయాలలో పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండకుండా కేవలం బయోమెట్రిక్ వేసి కొద్దిసేపు మాత్రమేవిధులకు హాజరై అనంతరం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రభుత్వ వైద్యులు ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు తమకు కేటాయించిన విదుల సమయాలలో ఆసుపత్రిలో ఉండి ప్రజలకు వైద్య సేవలు



అందించవలసిన బాధ్యత కలిగిఉండాలని, అయితే వాస్తవ పరిస్థితుల్లో అనేకమంది వైద్యులు బయోమెట్రిక్ హాజరు నమోదు చేసిన తరువాత లేదా కొద్దిసేపు మాత్రమే ఆసుపత్రిలో ఉండి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లిపోతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, దళిత, గిరిజన,బడుగుబలహీన వర్గాలకు చెందిన రోగులు సరైన వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలుఅవసరమైనసమయంలో సీనియర్ వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల జూనియర్ వైద్యులు మాత్రమే రోగులను చూసే పరిస్థితి ఏర్పడుతోంది. అనేక సందర్భాల్లో ఎమర్జెన్సీ కేసులలో సమయానికి సీనియర్ డాక్టర్ల వైద్య సేవలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రజల ప్రాణాలు పోయాయని ఈ అంశంపై సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి పలుమార్లు ఫిర్యాదులుచేసినప్పటికీతగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి యథాతథంగా కొనసాగు తోందని ఆయనవాపోయాడు ఈ అంశం పైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ డాక్టర్ల డ్యూటీ సమయాల్లోను బయటకువెళ్లే సిసి పుటేజ్ లను హాస్పిటల్లో ఉన్న సిసి పుటేజ్ లను పరిశీలించి విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తరఫునఎస్సీ,ఎస్టీప్రజా సమాఖ్య తరఫున డిమాండ్ చేస్తూ లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి,వెంకటేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

ఎక్సైజ్ సీఐ చంద్రమణి

**ధర్మవరం అర్బన్, జూన్ 22, మనంన్యూస్ :** డ్రగ్స్ వినియోగం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతుందని ఎక్సైజ్ సీఐ చంద్రమణి హెచ్చరించారు. పట్టణంలోని సాయికృపా జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. డ్రగ్స్ వద్దు బ్రో.. భవిష్యత్తు ముద్దు' అనే నినాదంతో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, రవాణా, విక్రయాలపై కఠిన శిక్షలు, జరిమానాలు ఉంటాయని వివరించారు. డ్రగ్స్ వినియోగించినట్లు రుజువైతే విదేశాలకు వెళ్లే అవకాశాలు దెబ్బతినడంతో పాటు పాస్‌పోర్టు రద్దు, ఉద్యోగ అవకాశాల కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లో ఎఫ్‌ఐఆర్ నమోదైతే విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం



తెలిసినా వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే వ్యసన విముక్తి, పునరావాస కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌భాగవంత్‌రెడ్డి, ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముట్టడి



**ధర్మవరం అర్బన్, జూన్ 22, మనం న్యూస్ :** చేనేత కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పుట్టపర్తిలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లిన చేనేత కార్మికులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటనారాయణ, జేవీ రమణ, గిర్రాజు రవి, తుంపర్తి పరమేష్ తదితరులు మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు 'నేతన్న నేస్తం' కింద రూ.25 వేల ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమపై జీఎస్టీ రద్దు, 50 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్, సహకార సంఘాలకు బకాయి ఉన్న రూ.203 కోట్ల చెల్లింపు, ధర్మవరంలో ఆర్‌డీడీ కార్యాలయం ఏర్పాటు వంటి డిమాండ్లను ప్రస్తావించారు. అలాగే చేనేత రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ముడిసరుకులపై సబ్సిడీ, హ్యాండ్లూమ్ రిజర్వేషన్ చట్టం అమలు, కనీస వేతనాల చట్టం, చేనేతలకు గృహాలు, పెన్షన్లు కల్పించాలని కోరారు. అనంతరం 22 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో చేనేత నాయకులు, మహిళలు, సహకార సంఘాల ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కుల రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తారు

చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం అర్బన్ జూన్ 21 మనంన్యూస్ :** వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు కుల రాజకీయాలను ప్రోత్సహించడం దురదృష్టకరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విమర్శించారు. జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కులాలను కలిపే నాయకుడని, ఆయనను ఒకే కులానికి పరిమితం చేయాలనేప్రయత్నాలనుప్రజలుఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని అన్నారు. పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజల నాయకుడని స్పష్టం చేశారు. గతంలో కుల రాజకీయాలకు పాల్పడిన కారణంగానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితమైందని, అయి నప్పటికీ ఆ పార్టీ నాయకత్వానికి ఇప్పటికీ బుద్ధి రాలేదని విమర్శిం చారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి జగన్ మోహన్ రెడ్డినే కారణమని వ్యాఖ్యానించారని, ఇప్పుడు అదే జగన్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందని అన్నారు. జనసేన పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక సమైక్యత, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి, పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చే శక్తులకు మద్దతు ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుంచపరివార వేదిక నిర్వాహకులు శిభద్రయ్యకు శుభాకాంక్షలు ఆశీస్సులు

## – శ్రీశ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ మహా స్వామీజీ



**మడకశిర,జూన్ 22,మనంన్యూస్:** కర్నాటక లోని కుంచపరివార వేదిక నిర్వాహకులు శివ భద్రయ్య దంపతులకు శ్రీశ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ మహాస్వామీజీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.కర్నాటకలోని కుంచపరివార వేదిక నిర్వాహకులు శ్రీమతి మంగళ గౌరమ్మ శివభద్రయ్యల వివాహం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బెంగళూరు మహానగరం కెజి లక్కేనహళ్లిలోని తమ స్వగృహంలో ఆదివారం అంగ రంగా అత్యంత వైభవంగా నిర్వహించిన షష్టి పూర్తి వేడుకల్లో భాగంగా సోమవారం తుమకూరు జిల్లా,కొరటగెరె తాలూకు,యలే రాంపుర కుంచిటిగర మహా సంస్థాన పిఠాదిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ మహా స్వామిజీ శివ భద్రయ్య దంపతులకు శాలువా కప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు,తీపి జ్ఞాపికను అందించి ఆయురా రోగ్యాలతో,సుఖసంతోషలతో నిండు నూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని స్వామీజీ దీవించి ఆశీర్వదించారు. అనంతరం స్వామీజీని శివభద్రయ్య దంపతులు,కుటుంబ సభ్యులు కలసి గురుపాద పూజ చేసి శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఫల తాంబూలం,పండ్లు అందించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కుంచపరివార వేదిక నిర్వాహకులు,నాయకులు, కుంచిటిగర సోదర సోదరి మణులు,యూత్స్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## నిఘా పెంచిన పోలీసులు



**ధర్మవరం అర్బన్ జూన్ 22, మనంన్యూస్ :** పట్టణంలో గంజాయి వినియోగం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సీఐ రెడ్డప్ప స్పష్టం చేశారు. గంజాయి సేవించే వారిపైనా చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అను మానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని సూచించారు. పట్టణంలో గంజాయి వినియోగం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గంజాయి సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారి గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్-100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు. గంజాయి వినియోగదారులను గుర్తించేందుకు ప్రత్యేక టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మూత్ర నమూనాలను పరీక్షించడం ద్వారా సంబంధిత వ్యక్తి గంజాయి సేవించాడా లేదా అన్న విషయాన్ని నిర్ధారించవచ్చని వివరించారు.దుర్గమ్మ దేవాలయం, తిక్కస్వామి ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు మద్యం సేవించి అల్లర్లు సృష్టించడం, అక్కడికి వచ్చే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు అందినట్లు వెల్లడిం చారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడినా, చట్టాన్ని చేతిలోకి తీసుకున్నా ఉపేక్షించబోమని సీఐ రెడ్డప్ప హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ల దోపిడీపై చర్యలు తీసుకోండి

## – కలెక్టర్‌కు విన్నవించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు



**అనంతపురం, జూన్ 22, మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ ప్లే, ఫ్రీ స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు దోపిడీపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ్ కుమార్ గౌడ్ సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేశవ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో వెలసిన ప్రైవేట్ కార్పొరేట్ ప్లే స్కూల్, ఫ్రీ స్కూల్ లు (నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ) ప్రభుత్వ నిబం ధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయన్నారు. సామాన్య మధ్యతరగతి వెనుకబడిన తరగతుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని పాల్పడుతు న్నారని తెలియజేశారు. చిన్నపిల్లల చదువులకే ఇలాంటి నియంత్రం లేకుండా వేలాది రూపా యలు డొనేషన్లు, అడ్మిషన్ ఫీజులు, స్పెషల్ యాక్టివిటీ ఫీజుల పేరుతోముక్క పిండివసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిర్ణీత ఫీజుల జీవోలను ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. యాజమాన్యాలు తామే నిర్దేశించిన నిర్దిష్ట దుకాణాల్లో లేదా స్కూల్ ప్రాంగణంలోనే ఎక్కువ ఓ ధరలకు పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టులు, యూనిఫాంలు కొనాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయని, బయట మార్కెట్ ధర కంటే ఇవి మూడు నాలుగు రెట్లు అధికంగా ఉంటున్నాయన్నారు. తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ వారు కట్టిన పూర్తి ఫీజు మొత్తానికి సరైన అధికారిక రసీదులు ఇవ్వడం లేదన్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి తక్షణమేవిద్యాశాఖఅధికారులతోప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నామ న్నారు. జిల్లా లోని అన్ని ప్రైవేట్ ప్లే, ఫ్రీ స్కూల్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపైకఠినచర్యలుతీసుకోవాలని, అలాగే ఫీజులు మొత్తంబోర్డునిబంధనలుఅమలు అయ్యేలా చూడాలని బీసీ విద్యార్థి సంఘం తరపున కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెన్నకేశవస్వామి ఆలయానికి రామానుజ జీయర్ స్వామి రాక

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయ ప్రాంగణం



**ధర్మవరం అర్బన్, జూన్ 22 మనంన్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతున్న నవీకరణ, జీర్ణోద్ధరణ, అష్టబంధన మహాసంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. జూన్ 22 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న ఈ వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు విశిష్ట అతిథిగా శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి మంగళవారం సాయంత్రం ఆలయానికి విచ్చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామీజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా గుట్టపల్లికి చెందిన వెంకటరమణాచార్యులు, వారి బృందం ఆధ్వర్యంలో ఆగమశాస్త్రోక్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మహోత్సవాలనుపురస్కరించుకుని ఆలయం,ఆలయ ఆవరణాన్ని పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు వివరించారు.అలాగే మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు కళాజ్యోతిలో రామానుజ జీయర్ స్వామి ప్రవచనం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సుడిగాలి పర్యటనలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శ

## – మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,జూన్ 22,మనంన్యూస్:** మడకశిర మండలంలో సోమవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యుడు డాక్టర్ ఎం.తిప్పేస్వామి సుడిగాలి పర్యటన చప్పట్టారు. మడకశిర మండలం వైసిపి జెసిఎస్ మాజీ కన్వీనర్ నాగేంద్ర చిన్నాయన నాగిరెడ్డి ఇటీవలే మృతి చెందగా వారి నివాసం చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఆర్. అనంతపురం నకు చెందిన వైసిపి నాయకుడు వెంకటేష్ తల్లీ మృతి చెందగా సమాచారం తెలుసుకున్న అయన మృతురాలి నివాసం చేరుకుని మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసారు. రేకుల కుంట గ్రామ తలారి నరసప్ప మనవడు మృతి చెందగా అయన మృతుని స్వగ్రామం చేరు కుని మృత దేహంనకు పూల మాలవేసి నివాళులు అర్పించారు,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. జిల్లడగుంట గ్రామానికి చెందిన ఎంఆర్ పిఎస్ నాయకుడు రఘు తండ్రి ఇటీవలే మరణించిన విషయం తెల్సిందే.సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మృతుని నివాసం చేరుకుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మడకశిర పట్టణంలోని క్రాంచి బైట్ హోటల్ యజమాని తల్లీ మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మృతురాలు నివాసం చేరుకుని మృత దేహం నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.వీరి వెంట వైసిపి నాయకులు ఎస్సీ సెల్ నాయకులు జిల్లడగుంట మంజునాథ్,సుదీర్ రెడ్డి,జెసిఎస్ మాజీ కన్వీనర్ నాగేంద్ర, సోషల్ మీడియా నగేష్,నరేష్,శివప్ప తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మంచానపడ్డ పెయింటర్ శివ కుటుంబానికి చేయూత

■ ఎమ్మెల్యే రాజు రూ 50వేలు ఆర్థిక సాయం ■ టిడిపి అధికార ప్రతినిధి నాగేంద్ర

**మడకశిర,జూన్ 22,మనంన్యూస్:** అనారోగ్యంతో మంచానపడ్డ మడకశిర పట్టణంలోని 7వ వార్డులో నివాసంఉంటున్నపెయింటర్ శివ కుటుంబానికి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు రూ 50 వేలు ఆర్థిక సాయం చేసినట్లు తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి నాగేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెయింటర్ శివ బ్రెయిన్ స్ట్రోక్ తో రెండు నెలలుగా మంచానపడ్డ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందించి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచార న్నారు.శివ పెయింట్ పని చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకునేవార న్నారు.ఇదిలా ఉండగా అతను రెండు నెలలు నుండి మెదుడు సమస్యతో మంచానికే పరిమి తమయ్యాడన్నారు. బెంగళూరు ఆస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స చేసుకున్నప్పటికి ఆస్పిటల్ ఖర్చులను భరించలేక తన స్వగ్రామానికి చేరుకున్నార న్నారు.వైద్య ఖర్చులకు రూ లక్ష వరకు అవుతుందని ఆస్పిటల్ వర్గాలు తెలపడంతో అతను తన నివాసంలో మంచానికి పరిమితశీ కావడంతో ఇదే విషయమై పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వివరించడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సోమవారం రూ 50వేలు ఆర్థిక సహాయం చేయడంతో ఆ నగదును తనతో పాటు స్థానిక నాయకులు కలసి బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని నాగేంద్ర తెలిపారు.



# ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేస్తాం... జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**- వికలాంగులు, వృద్ధుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ**
**- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 80 వినతుల స్వీకరణ**



**పుట్టపర్తి, జూన్ 22 మనం న్యూస్:** బాధితుల ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టబద్ధంగా న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. పుట్టపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి మొత్తం 80 వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురాగా, అందిన ప్రతి వినతిని ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వికలాంగులు, వృద్ధులను గమనించిన ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఇబ్బందులను ఓపికగా విని, అవసరమైన సహాయం అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వేదికలో కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, సైబర్ మోసాలు, ఇతర వ్యక్తిగత , సామాజిక సమస్యలకు సంబంధించిన మొత్తం 80 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఐపీఎస్, సీఐలు బొజ్జప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.








## - 1964 నుంచి సైకిల్‌నే నమ్ముకున్న వృద్ధుడు.. ఆరోగ్యమే సంపద, డబ్బు ఆదా కూడా అంటున్న ఆదర్శవంతుడు

**కళ్యాణదుర్గం , కంబదూరు జూన్ 22 మనం న్యూస్:** నేటి కాలంలో చిన్న దూరానికైనా ద్విచక్ర వాహనాలపై వెళ్లేందుకు అలవాటు పడుతున్న ప్రజలకు 82 ఏళ్ల వృద్ధుడు కిష్టప్ప ఆదర్శంగా నిలుస్తున్నారు. 1964 సంవత్సరం నుంచి నిరంతరం సైకిల్ తొక్కుతున్న ఆయన, ఈ వయసులోనూ ఆరోగ్యంగా ఉంటూ అందరికీ స్ఫూర్తినిస్తున్నారు. చిన్నప్పటి నుంచే సైకిల్‌ను జీవన భాగంగా మార్చుకున్న కిష్టప్పకు పెట్రోల్ వాహనాలు నడపడం తెలిసినా, ఇప్పటివరకు ఒక్కరోజు కూడా వాటిని ఉపయోగించలేదని తెలిపారు. పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగిన ఈ రోజుల్లో సైకిల్ ప్రయాణమే ఉత్తమమని, దీనివల్ల డబ్బు ఆదా కావడంతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చని ఆయన జర్నలిస్ట్ హరికి వివరించారు. ప్రతిరోజూ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన తోటకు సైకిల్‌పైనే వెళ్లి తిరిగి ఇంటికి చేరుకుంటూ వ్యవసాయ పనులు కూడా చూసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలపై ఆధారపడటం వల్ల చాలామంది ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారని చెప్పారు.

# ఉరవకొండలో సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

**-మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్,జి, రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరు.**
**-సిపిఐ బలోపేతానికి పిలుపు**

కుందుర్పి ,జూన్ 22 మనం న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ , సిపిఐ, జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఉరవకొండ తాలూకాలో సోమవారం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ ఘనంగా నిర్వహించారని కుందుర్పి సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈ కార్యక్రమానికి కుందుర్పి మండల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు వాహనంలో తరలివచ్చారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ జి, రామకృష్ణ హాజరై సిద్ధాంత తరగతులు బోధించారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై సిద్ధాంతపరమైన అవగాహన, పార్టీ విధానాలు, ఉద్యమ వ్యూహాలపై కామ్రేడ్ రామకృష్ణ శిక్షణ ఇచ్చి అవగహన కల్పించేలా జనజాగృతి చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై పోరాటాలు ఎలా చేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. “పార్టీని బలోపేతం చేసి ప్రజల పక్షాన నిలబడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు, యండి,సంజీవప్ప, శామియాల్, అనిల్, విరుపాక్షి, రాజుకుమార్, మంజు,మండల సిపిఐ నాయకులు శివలింగప్ప,తదితరలు పాల్గొన్నారు.



## దొంగనోట్ల కేసు నుంచి కమీషన్ల దందా వరకు..

# బాలకృష్ణ పీఏలపై వేణు రెడ్డి తీవ్ర ఆరోపణలు

**– హిందూపురం టిడిపిలో అంతా అవినీతే అంటూ.. వైఎస్ఆర్సిపి నేత ఫైర్**

**హిందూపురం (మనం న్యూస్)జూన్ 22:** హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నేతల అవినీతి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏల కమీషన్ల దందా పరాకాష్టకు చేరిందని వైఎస్ఆర్సిపి ముఖ్య నేత వేణు రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనపై విమర్శల వర్షం కురిపించారు. గత నెలలో పట్టుబడిన దొంగనోట్ల ముఠా కేసులో ప్రధాన నిందితుడు టిడిపికి చెందిన కీలక నాయకుడేనని ఆరోపించిన వేణు రెడ్డి, ఆ కేసు నుంచి బయటపడేందుకు ఎమ్మెల్యే పీఏలకు లంచం ఇచ్చినట్లు తమ వద్ద విశ్వసనీయ సమాచారం ఉందని పేర్కొన్నారు. దొంగనోట్ల వ్యవహారంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కేసును మేనేజ్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. హిందూపురం పట్టణంలో చేపడుతున్న రూ. కోట్ల అభివృద్ధి పనులను టిడిపి తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని, అయితే వాటిలో ఎక్కువ నిధులు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలోనే మంజూరయ్యాయని గుర్తు చేశారు. కొత్తగా చేసింది ఏమీ లేకపోయినా, వైఎస్ఆర్సిపి నిధులతో జరుగుతున్న పనులను తమ విజయాలుగా చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. అభివృద్ధి పనుల పేరుతో జరుగుతున్న కాంట్రాక్టుల్లో కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించిన వేణు రెడ్డి, అందుకే రోడ్లు నాసిరకంగా నిర్మితమవుతున్నాయని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేశారని, ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని మండిపడ్డారు. పీఏల నియామకాల నుంచి కాంట్రాక్టుల కేటాయింపుల వరకు కులపక్షపాతం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. నియోజకవర్గంలో తక్కువ ఓట్లు ఉన్న ఒకే కులానికి చెందిన వ్యక్తులకు కీలక పదవులు, కాంట్రాక్టులు కట్టబెట్టడం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వే రోడ్డు విస్తరణ పనుల్లో కూడా ప్రజాప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణంలో సాంకేతిక ప్రమాణాలను పాటించకుండా ముందుగా రోడ్లు వేసి, తర్వాత మళ్లీ తవ్వే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. దొంగనోట్ల కేసుల సెటిల్మెంట్లు, కాంట్రాక్టుల కమీషన్లు, నాసిరకం పనులపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వేణు రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# టీడీపి కార్యకర్తకు ఎమ్మెల్యే కందికుంట నివాళులు

**కదిరి, జూన్22 మనంన్యూస్:** పట్టణంలోని 34 వ వార్డు పిలవంక కాలనీ కి చెందిన టీడీపీ కార్యకర్త నారాయణ మృతి చెందిన విషయం తెలియడంతో సోమవారం వారి ఇంటి వద్దకి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నివాలలు అర్పించారు.

# జర్నలిస్టులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

**– ఏపీడబ్ల్యూజేఎఫ్ సింగనమల మండలం అధ్యక్షుడు పేట ఆదినారాయణ...**



**శింగనమల, జూన్ 22 మనం న్యూస్:** జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి పట్టాలు పంపిణీ చేసి వారి గృహ కలను సాకారం చేయాలని ఏపీడబ్ల్యుజేఎఫ్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సింగనమల మండల కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ అన్నారు . అనంతరం సింగనమల మండల కేంద్రంలోని గ్రీవెన్స్ లో తాసిల్దార్ పి శేషారెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ అ ధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని అన్నారు , ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అనేక మంది సొంత ఇంటి స్థలం లేకఇబ్బందులుఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి అర్హులైన విలేకరులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, గృహ వసతి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీనాయకులుమాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ మండల కమిటీ గౌరవ అధ్యక్షుడు మునెప్ప, బాలరాజు, ఉపాధ్యక్షుడు గవ్వల సాంబ, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, కోశాధికారి ముత్యాలప్ప, నరేష్, మంజునాథ, రామాంజనేయులు, శంకర, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలే నేటి నవజీవన స్ఫూర్తి ప్రధాతలు...

**అఖిలభారత చిరంజీవి యువసేన నాయకులు కుటాల లక్ష్మణ**



**కదిరి రూరల్ జూన్ 22 మనం న్యూస్:** రక్తదాతలే నేటి నవజీవన స్ఫూర్తి ప్రదాతలని అఖిలభారత చిరంజీవి యువసేన నాయకులు కుటాల లక్ష్మణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిగుబ్బ మండలం సానే వారి పల్లికి చెందిన గంగులప్ప అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గాయపడి అత్యవసరంగా కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. ప్రమాదంలో గాయ పడిన గంగులప్పకు సర్జరీ కోసం అత్యవస రంగా ఎ పాజిటివ్ బ్లడ్ అత్యవసరం అని వైద్యులు సూచించడంతో వెంటనే స్పందించిన హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు అఖిలభారత చిరంజీవి యువసేన నాయకులు కుటాల లక్ష్మణ ఏ పాజిటివ్ గ్రూపు గల వ్యక్తి మహమ్మద్ రఫీ కి విషయం స్పందించిన రఫీ రక్తదానం చేయడం జరిగిందన్నారు. మానవసేవే మాధవసేవ"రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ సమాజ సేవా స్ఫూర్తితో రక్తదానం చేసిన సోదరుడు మహమ్మద్ రఫీ సేవాగుణానికి ,మంచి మనస్సుకు మన అఖిల భారత చిరంజీవి యువత తరపున హృదయ పూర్వకఅభినందనలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు..అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసినందుకు గంగులప్ప కుటుంబ సభ్యులు మహమ్మద్ రఫీక్ కు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

## ప్రజల సంతృప్తే లక్ష్యం.. నాణ్యమైన సేవలు అందించండి

**- పీజీఆర్ఎస్ అర్జీలకు వేగవంతమైన పరిష్కారం అందించాలి**
**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**
**- ఒక్కరోజే 387 అర్జీలు స్వీకరణ**
**- సంబంధిత శాఖలకు కలెక్టర్ ఆదేశాలు**





**పుట్టపర్తి, జూన్ 22 మనం న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్వో కొండయ్య, ఎస్‌డీసీ విజయకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని సూచించారు. అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెన్ కేసులు లేకుండా ప్రతి అర్జీకి సమర్థవంతమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 387 అర్జీలు అందగా, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు.

## కారులో అకస్మాత్తుగా మంటలు.. పుట్టపర్తిలో పెను ప్రమాదం తప్పింది

**-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద నిలిపిన కారులో అగ్నిప్రమాదం**
**- షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని ప్రాథమిక అంచనా..సత్వర చర్యలతో మంటలు అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది**



**పుట్టపర్తి, జూన్ 22 మనం న్యూస్ :** పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద సోమవారం ఉదయం నిలిపి ఉంచిన ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దట్టమైన పొగలు ఎగసిపడటంతో అక్కడున్న రోగులు, వారి కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. అయితే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడకు



చెందిన ఓ కుటుంబం వైద్యం కోసం కారులో పుట్టపర్తికి వచ్చింది. ఆసుపత్రి బయట వాహనాన్ని నిలిపి ఉంచిన కొద్దిసేపటికే కారులో నుంచి పొగలు రావడంతో పాటు మంటలు వ్యాపించాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు కూడా అక్కడికి చేరుకుని ఘటనపై వివరాలు సేకరించారు. రాత్రంతా ప్రయాణించి వచ్చిన ఈ వాహనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## అసాంఘిక కార్య కలాపాలుపైన పోలీసులు నిరంతరం నిఘ

**-అ.కార్యకలాపాలకు పాల్పడితే చట్టారీత్య చర్యలు**
**-కళ్యాణదుర్గం రూరల్, సిఐ, నీలకంఠేశ్వర హెచ్చరిక**
**-ఏనుములదొడ్డిలో పేకటా స్థావరంపై పోలీసులు దాడి**
**-ఈఘటనలో నాలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు**
**-రూ. 20,100ల నగదు స్వాధీనం**

**కుందుర్పి జూన్ 22 మనంన్యూస్ :** అసాంఘిక కార్య కలాపాలుపైన పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, అ.కార్యకాలపాలకు ఏవ్వరైన పాల్పడితే, చట్టారీత్య చర్యలు తేసుకొంటామని, కళ్యాణదుర్గం రూరల్ సిఐ,నీలకంఠేశ్వర ఘటుగా జూదారులుకు, అసాంఘిక శక్తులుకు పాల్పడేవారికి ఘటుగా హెచ్చ రించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదే శాల మేరకు కుందుర్పి పి.ఎస్, పోలీ సులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఏనుముల దొడ్డి గ్రామ పరిసర ప్రాంత పొలాలులో చింత చెట్టుల మధ్యన పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు సోమవారం దాడులు చేశారు. ఈ పేకాట దాడిఘటనలో నాలుగు పేకాట రాయుళ్లు ను అరెస్టు చేసినట్టు యస్,ఐ, జి,మహేష్ విలేకరులకు సమాచారం తెలిపారు. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ , పి. జగదీష్, ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి,రవి బాబు, యస్,డి,పి,ఓ,వారి పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సీఐ ,నీలకంటేశ్వర వారి సూచనల మేరకు, కుందుర్పి ఎస్.ఐ మహేష్ ఆధ్వర్యంలో పేకాట స్థవరంపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. తమకు రాబడిన సమాచారం మేరకు సోమవారం కుందుర్పి మండలంలోని ఏనుములదొడ్డి గ్రామ పరిసర పొలాలలో చింత చెట్ల మధ్య జూదం ఆడుతున్న 04 మందిని పోలీసులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పేకాట రాయుళ్లచే రూ,20,100లు నగదును స్వాధీనం చేసుకున్నారు.



**అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడేవారికి పోలీసులు హెచ్చరిక:** మండలం పరిధిలో ని వివిధ గ్రామాలలోను పరిసర ప్రాంతాల్లోను ఎవరైనా పేకాట నిర్వహించిన, పేకాట జూదం ఆడినా వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు ఘటగా హెచ్చరిక జారీ చేసారు.. అసాంఘిక కార్యకలాపాలపైన పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ప్రజలు తమ ప్రాంతాలలో జరిగే జూదం లేదా ఇతర అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం మి వద్ద ఉంటే వెంటనే డయల్ 100 కు ,లేదా కుందుర్పి పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ సి.ఐ అధికారి సి, నీలకంఠశ్వర ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## నేతన్న నేస్తం పునరుద్ధరించాలి..

# కలెక్టరేట్ ఎదుట చేనేత కార్మికుల ధర్నా

**- అప్పుల ఊబిలో చేనేత కుటుంబాలు..**
**- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు**
**- మగ్గం మోగడం కష్టమే.. పెరిగిన ఖర్చులతో చేనేత సంక్షోభం..రూ.25 వేల ప్రోత్సాహకం ఇవ్వాలని కార్మికుల డిమాండ్**

**పుట్టపర్తి, జూన్ 22 మనం న్యూస్:** చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం భారీ ఆందోళన నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన చేనేత కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గతంలో అమలైన 'నేతన్న నేస్తం' పథకాన్ని పునరుద్ధరించి, ప్రతి చేనేత కుటుంబానికి రూ. 25 వేల ప్రోత్సాహకాన్ని అందించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చేనేత కుటుంబాల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందని ఆందోళనకారులు తెలిపారు. ఒకప్పుడు చేనేత వృత్తిపై ఆధారపడి కుటుంబాలను పోషించిన కార్మికులు ప్రస్తుతం అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలకు సరైన గిరాకీ లేకపోవడం, ఉత్పత్తి వ్యయం పెరగడం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తగ్గిపోవడం వల్ల అనేక కుటుంబాలు వృత్తిని విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్నాయని పేర్కొన్నారు. కొంతమంది కార్మికులు కుటుంబ పోషణ కూడా కష్టంగా మారడంతో ప్రైవేట్ అప్పులపై ఆధారపడుతున్నారని, అప్పుల భారం తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఉన్న పాత రుణాలను ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేయాలని, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు



కల్పించాలని, యువతను చేనేత రంగం వైపు ఆకర్షించే ప్రత్యేక పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అధికారులకు సమర్పించారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలి

**గుత్తి జూన్ 22: ( మనం న్యూస్ ):** విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన స్కూల్ బస్సులపై పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ తనిఖీలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం గుంతకల్‌లో రవాణా శాఖ ఇన్‌చార్జ్ అధికారి మనోహర్ రెడ్డికి సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ, పట్టణంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రతా ప్రమాణాలను పూర్తిగా పాటించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల ప్రాణాల రక్షణ కోసం రవాణా శాఖ అధికారులు అన్ని స్కూల్ బస్సులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోరారు. బస్సుల్లో బ్రేకులు, టైర్లు, అత్యవసర ద్వారాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, సీసీ కెమెరాలు తదితర భద్రతా పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే సీటింగ్ సామర్థ్యాన్ని మించి విద్యార్థులను తరలించడం వల్ల ప్రమాదాల సమయంలో భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓవర్‌లోడింగ్‌కు పాల్పడుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే బస్సుల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్, పట్టణ నాయకులు తలారి సాయి, ప్రభాస్, అరవింద్, సుభాష్, ప్రశాంత్, నూర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# మరో వర్షానికి రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం



**దెబ్బతిన్న దేవరమణ గేటు--తిమ్మాపురం మార్గం.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్**

**కళ్యాణదుర్గం.కంబదూరు, జూన్ 22 మనంన్యూస్:** కంబదూరు మండల పరిధిలోని దేవరమణ గేటు నుంచి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి భారీ వర్షాల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు పక్కభాగం పూర్తిగా కుంగిపోవడంతో మరోసారి భారీ వర్షం కురిస్తే రహదారి పూర్తిగా తెగిపోయే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు సమస్యను మీడియా దృష్టికి తీసుకురాగా, పరిశీలనలో రహదారి అంచులు భారీగా కోతకు గురైనట్లు గుర్తించారు. ముఖ్యంగా రోడ్డు పక్కనే మట్టి కొట్టుకుపోవడం వల్ల వాహనాలు వెళ్లేందుకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతేకాకుండా తిమ్మాపురం వరకు రహదారి మొత్తం గుంతలు, గోతులతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ దారిలో ప్రయాణించే రైతులు, విద్యార్థులు, గ్రామస్తులు ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. కాబట్టి ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రహదారికి అత్యవసర మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# 178వ బూత్‌లో జోరందుకున్న ఓట్ల పరిశీలన

**కుందుర్పి, జూన్ 22, మనం న్యూస్ :** కుందుర్పిలో మన కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేని, సురేంద్ర బాబు వారి ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం ఇంచార్జ్ దేవినేని ,ధర్మతేజ టిడిపి నాయకులు సూచన మేరకు సోమవారం ఉదయం కుందుర్పి లో పాత ఎస్సీ కాలనీలో బూతు నంబరు 178లో ఇంటింటికి వెళ్లి ఓటర్ పరిశీలనను నిశితంగా చేసారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఈ కార్యక్రమంలో కళ్యాణ దుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ,వై, బి .ఓబయ్య. కుందుర్పిఫ సాగనీటి సంఘం ,అధ్యక్షులు,యస్, రామ్మూర్తి నాయుడు. మండల కురుబ సంఘం అధ్యక్షులు, గోసి ,మర్రి స్వామి, బూత్ కన్వీనరు,.బండి ,చంద్ర. కో కన్వీనరు. జి.అల్లరి. మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ,ఎస్ సత్యనారాయణ. టిడిపి నాయకులు ,తలారి ,వెంకటేష్ పులిగురి ,శ్రీనివాసులు. ఎస్ .దిలీప్ కుమార్.సద్దుల పరమేష్. కుంట్లో లక్ష్మణమూర్తి,లు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నాట్యరంగంలో ప్రావీణ్యం కనపరుస్తున్న చిన్నారులు




**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 22 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన చిన్నారుల అద్భుతమైన నాట్య కళను నాట్య రంగములో ప్రదర్శిస్తున్నారు ఈ చిన్నారులు అమృత,మనుశ్రీ, వీరిద్దరూ కళ్యాణదుర్గం చెందిన విద్యార్థులు అమృత అనే బాలిక వృత్తిపరంగా ఉపాధ్యాయులుగా పని చేస్తున్నా సతీష్ కుమార్ ఎర్రంపల్లి గ్రామంలో పనిచేస్తున్నారు అందరికి అప్పుడు తెలిసిన వ్యక్తి, మరొక చిన్నారి మనుశ్రీ కూడ తండ్రి పోలీస్ శాఖలో పనిచేస్తున్నారు, ఈ చిన్నారుల ఇద్దరు ఇటీవల జరిగిన శిరీ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరిగిన నాట్య ప్రదర్శనలో వీరీరువురు కలసి మైలా నాట్య గురువు మరియు చిన్నారుల శిష్యులతో కలసి మైలా నాట్య కళాక్షేత్రం తరుపున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం నృత్య ప్రదర్శన కనపరచడం జరిగినది, ఈ కార్యక్రమంలో చిన్నారుల గురువులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు, చిన్నారులను అభినందించారు.

# పల్స్ పోలియో విజయానికి సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపు



**పుట్టపర్తి, జూన్ 22 మనం న్యూస్:** జిల్లాలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించిన కలెక్టర్, కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 27 నుంచి 30 వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టాలని, ఆదివారం అయినప్పటికీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పోలియో బూత్‌లుగా వినియోగించాలని పేర్కొన్నారు.ప్రయాణాల్లో ఉండే చిన్నారుల కోసం ట్రాన్సిట్ బూత్‌ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, బస్సులను కొద్దిసేపు నిలిపి పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ఆర్టీసీ అధికారులు సహకరించాలని కోరారు. పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జూన్ 27న గ్రామాల్లో దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పల్స్ పోలియో, 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' గోడపత్రికలను ఆవిష్కరించారు. అతిసార నివారణ, పోలియో నిర్మూలన లక్ష్యాలతో వైద్య ఆరోగ్యశాఖతో పాటు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 1,011 పోలియో బూత్‌లు, 219 రూట్లు, 62 ట్రాన్సిట్ బూత్‌లు, 64 మొబైల్ టీమ్‌లు ఏర్పాటు చేయగా, 4,926 మంది వ్యాక్సినేటర్లు సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం, డాక్టర్ ఎస్.వి. కృష్ణానాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# స్కూల్ బస్సులకు ఆర్టీఎ అధికారుల తనిఖీ

**కదిరి రూరల్ జూన్ 22మనం న్యూస్:** పట్టణంలోని ప్రవేట్ పాఠశాలల కు సంబంధించిన బస్సులను కదిరి ఆర్టీవో వరప్రసాద్ సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో 5 ఐదు బస్సులకు సరియైన పత్రాలు లేకపోవడంతో 30 వేల రూపాయలు జరిమానా చలానా రూపంలో వసూలు చేసినట్లు ఆర్టిఓ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నేడు సత్య సాయి జిల్లా కదిరిలో స్కూల్ బస్సులను తనిఖీలు నిర్వహించా మన్నారు . ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ స్కూల్ బస్సులపై నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రైవేట్ స్కూల్ బస్సులపై ప్రత్యేక చొరవ చూపుతూ , స్కూల్ బస్సుల పత్రాలు వాహన ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్సు లను క్షుణ్ణంగా పరిశీలించి 5 బస్సులకు 30 వేల రూపాయలు జరిమానా విధించారమన్నారు. విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులను ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహించి వాహనాన్ని కండిషన్లో ఉంచుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కండిషన్ లేని వాహనాలకు పెద్ద ఎత్తున జరిమానాలు విధించడం జరుగుతుందని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు ఎంవీఐ వరప్రసాద్ హెచ్చరించారు.




# 15వ పుట్టినరోజునే విద్యా విప్లవం

**- విద్యను ఆసక్తికరంగా మార్చడమే లక్ష్యం'**
**యువ ఆవిష్కర్త గంధం ధీరజ్**
**- క్విజ్‌క్వెస్ట్'తో యువ ఆవిష్కర్త ధీరజ్ సరికొత్త అడుగు**
**- మొబైల్‌ల్లో ఒకేసారి ప్రత్యక్షమైన వెబ్‌సైట్ లాంచ్..**
**వినూత్న ఆవిష్కరణ**
**- శ్రీ సత్యసాయి జిల్లా యువ ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు**



**గోరంట్ల జూన్ 22మనం న్యూస్ :** వయసు కేవలం 15 సంవత్సరాలు.. కానీ ఆలోచనలు మాత్రం వినూత్న ఆవిష్కరణల దిశగా పరుగులు పెడుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణానికి చెందిన చెందిన యువ ఆవిష్కర్త గంధం ధీరజ్ తన 15వ పుట్టినరోజు సందర్భంగా రూపొందించిన 'క్విజ్‌క్వెస్ట్' రియల్ టైమ్ క్విజ్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతపురంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ( ఆర్ టి ఐ హెచ్ ) సీఈఓ డాక్టర్. ఆర్. హఫీజ్ బాషా వెబ్‌సైట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజును సామాజిక అవగాహన కార్యక్రమాలకు అంకితం చేసే ధీరజ్, ఈసారి విద్యార్థుల అభ్యాసానికి ఉపయోగపడే డిజిటల్ వేదికను అందుబాటులోకి తీసుకువచ్చారు. క్విజ్‌క్వెస్ట్‌లో 40కిపైగా అంశాలు, 200కుపైగా క్విజ్ సెట్లు, 2 వేలకుపైగా బహుళ ఎంపిక ప్రశ్నలు అందుబాటులో ఉండగా, సోలో ప్రాక్టీస్, డైలీ ఛాలెంజ్‌లు, మల్టీప్లేయర్ క్విజ్‌లు, లైవ్ క్విజ్‌లు, ఛాలెంజ్ మోడ్ వంటి ప్రత్యేక ఫీచర్లు విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే 25 లెవెల్స్, 15 అచీవ్‌మెంట్ బ్యాడ్జ్‌లు, ఎక్స్‌పీ ఆధారిత ప్రోగ్రెషన్ సిస్టమ్, డైలీ స్ట్రీక్స్, లీడర్‌బోర్డ్స్ వంటి సదుపాయాలు కూడా కల్పించారు. వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించిన ప్రత్యక్ష క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రత్యేక ఆకర్షణగా, వెబ్‌సైట్ ప్రారంభమైన క్షణంలోనే కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి మొబైల్‌లో లాంచ్ పేజీ ఒకేసారి ప్రత్యక్షమవడంతో అందరూ సమకాలికంగా ఆవిష్కరణను వీక్షించారు. ఈ తరహా వినూత్న వెబ్‌సైట్ ఆవిష్కరణ దేశంలోనే అరుదైన కార్యక్రమంగా నిలిచే అవకాశముందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హఫీజ్ బాషా మాట్లాడుతూ ధీరజ్ ప్రతిభ, కృషి ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించడంలో క్విజ్‌క్వెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధీరజ్ మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక వెబ్‌సైట్ ప్రారంభం మాత్రమే కాదు. సాంకేతికత ద్వారా విద్యను మరింత అందుబాటులోకి, ఆసక్తికరంగా తీసుకురావాలనే నా ప్రయత్నంలో ఇది ఒక ముందడు అని,విద్యార్థుల్లో అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా, పోటీతత్వంతో కూడినదిగా, ఫలితాల ఆధారితంగా మార్చాలనే లక్ష్యంతో ఈ వేదికను రూపొందించినట్లు ఆవిష్కర్త ధీరజ్ తెలిపారు.



# అత్యంత నాణ్యతగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడం చేయాలి



### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 22 మనం న్యూస్ :** అత్యంత నాణ్యతగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), ఎన్ఆర్ఈజిఏ, అక్షర ఆంధ్ర, రీసర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, హౌసింగ్, జలధార,పీఎంసూర్యఘర్, అగ్రికల్చర్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలుమున్సిపల్‌కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు సంబంధించి పరిష్కరించిన గ్రీవెన్స్ లను సరిగా పరిష్కరించడం లేదని, గ్రీవెన్స్ పరిష్కరించిన అనంతరం ఆడిట్ టీం అర్జీదారుడి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం జరుగుతుందని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం చాలా ముఖ్యమైనద న్నారు. ఇందులో ఎలాంటి అలసత్వానికి తావివ్వరాద న్నారు. కొన్ని గ్రీవెన్స్ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్తున్నాయని, గడువు తీరకముందే అర్జీలను పరిష్కరించడం చేయాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు సంబంధించిపరిష్కరించినగ్రీవెన్స్‌లకు సంబంధించిన అంశాలపై ఆయా మండలాల పరిధిలో పాత్రికేయుల సమావేశాలు నిర్వహించి వివరాలు తెలియజేసేలా ప్రణా ళిక రూపొందించుకోవాలనితహసిల్దార్లనుఆదేశించారు. ఈ విషయమై కేటాయించిన షెడ్యూల్ మేరకు గత నెలలో పాజిటివ్‌గా పరిష్కరించిన అర్జీలకు సంబంధించి ప్రతిరోజు ఒక మండల తహసీల్దార్ పాత్రికేయుల సమా వేశాలు నిర్వహించాలన్నారు. దీని ద్వారా తహసిల్దార్ వ్యవస్థపైన నమ్మకం వస్తుందని, ఆ దిశగా ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు.అక్షర ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఈ ఏడాది 1,38,110 మంది రిజిస్ట్రేషన్ చేసేలా లక్ష్యం ఉందని, ఇప్పటివరకు 59,563 మంది అభ్యాసకులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరగగా, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ ఉన్న లక్ష్యాన్ని చేరుకోవాలని, ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీలతోసమన్వయం చేసు కొనిపని చేయించాల న్నారు.దక్షిణభారతదేశంలో అక్షరా స్యతలో మనం వెనుకబడి ఉన్నామని, జిల్లాలో అభ్యా సకుల రిజిస్ట్రేషన్‌బాగాజరగాలన్నారు.వ్యవ సాయా నికి సంబంధించి జిల్లాలో పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) అమలు 2 లక్షల ఎకరాల్లో చేపట్టాలని లక్ష్యం నిర్ణయించడం జరిగిందని, ఇందులో ఇప్పటివరకు 1,19,695 ఎకరాల్లో పిఎండిఎస్ తో పంటలు సాగు చేపట్టగా, ఇందులోపెలటైజేషన్10శాతంఇప్పటివరకు పూర్తికావడం జరగగా, ఎల్-నినో ప్రభావంతో పెలటైజేషన్ చేపట్టకుండా పిఎండిఎస్ పద్ధతిలో పంటలు సాగు చేస్తే ఎలాంటి ఉపయోగం లేదని, ఖచ్చితంగా పెలటైజేషన్ తోనే పీఎండిఎస్ సాగు చేపట్టాలని ఆదేశించారు. పీఎండిఎస్ సాగులో పెలటైజేషన్ చేయాలంటే శిక్షణ ముఖ్యమని, పెలటైజేషన్ ద్వారా పీఎండిఎస్‌లో పంటల సాగుకు ఏపీసీఎన్ఎఫ్అధికారులతో సమన్వయం చేసుకునివ్యవసాయ శాఖ అధికారులు పని చేయాలన్నారు. ఈ పద్ధతి ఎటువంటి పరిస్థితుల్లోనూ వైఫల్యం చెంద డానికివీలు లేదన్నారు.ఈరోజు నుంచి "రైతన్న మీకోసం" కార్యక్రమం మొదలు కావడం జరగగా, జిల్లాలోని 326 రైతు సేవ కేంద్రాలపరిధిలో 2,73,755 హౌస్ ఓల్డ్‌లను ఈ కార్యక్రమంలో కవర్ చేయాల్సి ఉందని, ఇందులో భాగంగా ఎల్-నినో సన్నద్ధత, ఆన్లైన్ ఫర్టిలైజర్స్ లు, యూరియా, డిఎపి తీసుకోవడం, పంట మార్పిడి గురించి తెలియజేయడంపైదృష్టి పెట్టాలని, ఏడు రోజుల్లో ఈ కార్యక్రమం లక్ష్యం మేరకు పూర్తయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారి మానిటర్ చేయాలన్నారు.డిఆర్డిఏ పరిధిలో ఎఫ్.పి.ఓల కోసం కస్టం హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుండగా, సంబంధిత సెంటర్ల ఏర్పాటు కోసం 11 ప్రాంతాల్లో మండల సమైక్యల దగ్గర స్థలం అందుబాటులో ఉండగా, జిల్లాలో మరో 20 మండలాల్లోకస్టం హైరింగ్‌సెంటర్లుఏర్పాటు కోసం అవసరమైన స్థలం గుర్తించాలని, ఇందుకు మండల సమైక్య, ఏపీఎంలతో సమన్వయం చేసుకొని స్థలాల గుర్తింపు పూర్తి చేసివారికిఅప్పగించేలాచూడాలని తహసీల్దార్లను ఆదేశించారు.పల్స్ పోలియో వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో పూర్తిగావిజయవంతం చేయాలని, కార్యక్రమాన్నినిర్వహించే కేంద్రాలనుఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తనిఖీచేయాలని, శనివారం, ఆదివారం జిల్లాలోని పిహెచ్సి, సిహెచ్సి లకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలన్నారు. పీఎంసూర్యఘర్ కిందకేటాయించినలక్ష్యాలను ఎప్పటి కప్పుడుచేరుకోవాలని ఆదేశించారు.త్వరలో తల్లికి వంద నం డబ్బులు పడబోతున్నాయని, విద్యార్థుల ఎన్పిసిఐ, ఆధార్ లింక్ చేయాలని, ఎన్పిసిఐ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాలఅధికారి నాసరరెడ్డి,ఏపీఎంఐపి పిడిరఘునా థరెడ్డి, హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రావు, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు,ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# వైసీపీ నేత వేణు రెడ్డి ఆరోపణలను ఖండించిన తెలుగు యువత



**హిందూపురం జూన్ 22 (మనం న్యూస్) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయ కత్వంలో హిందూపురంనియోజకవర్గంలోఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని హిందూపురం అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షుడు మంజునాథ్ పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో మంజునాథ్ మాట్లాడుతూ, హిందూ పురంలో జరుగుతున్న అభివృద్ధిని విస్మరించి టీడీపీ ప్రభుత్వంపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలపై నిర్మాణాత్మక సూచనలు, విమర్శలు చేస్తే స్వాగతిస్తామని, అయితే ఆధారాలు లేని ఆరోపణలు చేయడం బాధ్యతాయుత రాజకీయాలకు విరుద్ధమని పేర్కొ న్నారు. గతంలో వైసీపీ పాలనలో చోటు చేసుకున్న వివిధ అంశాలపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని వేణు రెడ్డికి సూచించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపైనే దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ప్రజల విశ్వాసంతోనే బాలకృష్ణ వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. అలాగే టీడీపీనాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని, ప్రజాసమస్యలపైచర్చించేందుకు ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. భవిష్యత్తులో కూడా నిరాధార ఆరోపణలు కొనసాగితే పార్టీ తరఫున తగిన విధంగా స్పందిస్తామని మంజునాథ్ హెచ్చరించారు.

## విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం... ఓ వ్యక్తి మృతి





**డి. హీరేహాళ్ జూన్ 22 మనంన్యూస్ :** మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామం నందు ట్రాన్స్‌ఫార్మర్ కేబుల్ వైర్లకు అర్త్ లేని కారణం హెవీ ఓల్టేజి ఒక్కసారిగా రావడంతో గ్రామంలోని గృహాలలోనికి నేరుగా విద్యుత్ సరఫరా కావడంతో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు సమయంలో వ్యక్తి టేబుల్ ఫ్యాన్ కు విద్యుత్ షాక్ తగలడంతోనే ఈ ఘటన జరిగినట్టు గ్రామ ప్రజలు తెలిపారు.మండల సబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా మండలం లోని తిమ్మలాపురం గ్రామానికి చెందిన కురువ మల్లికార్జున వయసు 27 సంవత్సరాలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు, మృతుడి తల్లిదండ్రులకు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె సంతానం కలరు.మృతుడు మల్లికార్జున కు సుమారు సంవత్సరం క్రితం కర్ణాటక లోని తిమ్మాలాపురం కు చెందిన అనూష తో వివాహం అయినది, గత ఐదు రోజుల క్రితం మృతుడి భార్య అయిన అనూష ఒక మగబిడ్డకు జన్మనిచ్చారని ముందు రోజే హాస్పిటల్ నుండి మల్లికార్జున ఇంటికి వచ్చాడు,సోమవారం మల్లికార్జున అతని తల్లి అన్న వదినలతో పాటు పొలంలో వ్యవసాయ పనులు ముగించుకుని మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంటికి భోజనం కొరకు వచ్చి ఇంట్లో ఉన్న టేబుల్ ఫ్యాన్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు ఫ్యాన్ కు ఎలక్ట్రికల్ షాక్‌వచ్చేమల్లికార్జున ఫ్యాన్‌పట్టుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# యోగాంధ్ర రాష్ట్ర స్థాయి విజేతలకు అభినందనలు

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 22 మనంన్యూస్ :** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర2026 కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రీడాకారులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన యోగాంధ్ర విజేతలు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని కలువగా.. యోగాంధ్ర విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 15, 16, 17 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రథమ స్థానాలు సాధించిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం జూన్ 18, 19 తేదీలలో విజయవాడ సమీపంలోని గుంటుపల్లి డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలలో అనంతపురం జిల్లా నుంచి 18 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఆరుగురు విజేతలుగా నిలిచి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు.విజేతల వివరాలు : జూనియర్ విభాగం :ఫోటోగ్రఫీ పోటీలు వరుణవి : ప్రథమ స్థానంస్లోగన్ పోటీలు గోపాలం గిరిధర్ : ద్వితీయ స్థానం యంగ్ విభాగం:క్విజ్ పోటీలు డాక్టర్ సృజన : ప్రథమ స్థానం స్లోగన్ పోటీలు భావన రసజ్ఞ : తృతీయ స్థానం సీనియర్ విభాగం : సోలో యోగాసన పోటీలు ఎం. చలపతి : తృతీయస్థానంయోగాపాటలపోటీలు ఎ. లక్ష్మీనారాయణ : తృతీయ స్థానం విజేతలలో భావన రసజ్ఞ మరియు ఎం.చలపతి గత సంవత్సరం యోగాంధ్ర 2025 పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా ఎం.చలపతి 2025 సంవత్సరంలో విశాఖ పట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్ర మంలో యోగా ప్రోటోకాల్ ప్రదర్శనలో పాల్గొ నడం విశేషం. వృత్తిరీత్యా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.చలపతి యోగా రంగంలోనూ విశేష సేవలందిస్తూ, పోలీస్ శాఖ నిర్వహించే వివిధ యోగా పోటీలలో పాల్గొని ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.జిల్లా స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించి, ప్రతిభావంతులైన పోటీదారులనురాష్ట్రస్థాయికిఎంపిక చేసి విజయవాడకు తీసుకెళ్లి, వారు బహుమతులు సాధించేలా ప్రోత్సహించినందుకు యోగాంధ్ర అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ జి.రామకృష్ణారెడ్డిని, యోగాంధ్ర పోటీలఇన్‌చార్జ్ ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ కుమార్‌ని, ఆయుష్ విభాగానికి చెందిన యోగా మాస్టర్ కృష్ణవేణిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన ఈ విజేతలకు జూన్ 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక స్థానం కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ప్రముఖ యోగ గురువు శ్రీ రాందేవ్ బాబా మంత్రుల సమక్షంలో నిర్వహించిన యోగా ప్రోటోకాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించగా, మంత్రులు స్వయంగా విజేతలను అభినందించిమోమెంటో సర్టిఫికెట్ లను అందించి వారి ప్రతిభను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని యోగ సాధకులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో కూడా రాణించి అనంతపురం జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.